# పుత్రపుత్రికా భేదము

శ్రీమతి ఆచంట సత్యవతమ్మగారు.

జగన్నాథంగారికి ముగ్గురు కుమారులును ముగ్గురు కుమార్తెలును కలరు. మనదేశమున కుమారునిమీద నున్నంత యభిమానము కుమార్తెలమీ దుండదేమి ప్రారబ్ధమో? పిల్లేమో పరాయియింటికి పోయేదే కదాయనియు పిల్లవాడేమో వంశాంకురమై, గణించి పెంచి పెట్టి తమ్ము సుఖింపఁజేయుననియు తాను కాకుండా పైగా చాకిరీచేయించి తలిదండ్రులను సౌఖ్యపరుచుట కొక భార్యామణినికూడా తెస్తాడని వారియాశయము. ఇంకొకటి: కూతు రింటికి తరలించు కొని పైయింటికి పోవుచేగాక మార్గఘటల్లుడు గనుక దాపురించెనా యిఁక చెప్పేదేముంది. అడుగడుగు దండాలు, అలకలాంఛనములు, అమ్మాయి వచ్చే కటువు. ఇట్టి సంప్రాప్తసూచనలతో జాతీయత నాటి పోయింది మన హృదయాల్లో కాని, అది తప్పు. హృదయమృదుత్వ మబలలసొమ్ము. బండరాయి మనకు అబ్బాయిసొమ్ము. అబ్బాయి అధముడైతే అవిధేయుఁడై ఆచరించవలసిన విధాయకములు మీరును. అది ప్రపంచకంలో ముఖ్యంగా నీ కలియుగంలో సాధారణంగా స్వానుభవ మింటింటయున్నను, అబ్బాయన్న యాధిక్యత గౌరవస్థాన మిచ్చుట యుణముకొనరు. ఆడబిడ్డకొక్క వివాహపు ఖర్చేకాని యబ్బాయి కడుగడుక్కు. విద్యావిషయక ఖర్చుతే యధికము!! అది మనకుఁ దెలియదేమి?

అట్టి ప్రకృతిలోనివారే యగుట మనజగన్నాథ సుభద్రమ్మలుకూడా మగబిడ్డల విద్యాకృషియం దమితాభిమానముఁజూపుచు ముగ్గురిని బి. ఏ. లం ప్యాసుచేయించిరి. అంతతో సెనగలుదిని చెయి కడుక్కున్నట్లయింది. చరస్థిరాస్తులకు చలనము కలిగింది. సొమ్ము గలగలలో యున్నప్పుడే పెద్దపిల్ల శేషమును, చిన్నమ్మాయి సత్యకును, తగిన రైశ్వర్యవంతులను గుణవంతులనుచూచి పెండ్లిచేసేసిరి. కాని సమస్తానికి లోటుకలిగే సమయానికి సూర్యం వివాహవయస్కురాలైయున్నది. ముగ్గురాడుబిడ్డలును, గుణవతులు సౌందర్యవతులు.

సూర్యానికి పెండ్లి యెట్లనాయనియు, కట్నమిచ్చిన నేకాని, నాల్గువేళ్లు లోనికిపోవు సంబంధము రాదనియు కట్నమిచ్చుటకు దారియెట్లని దంపతు లాలోచనా సముద్రమునమునిగి పాలుబోకుండిరి. మగబిడ్డల విషయమై కించిత్తైనను కించపడకుండ తల్లి తనదేహ మందలి సమస్తాభరణములను, వమ్ముచేసికొనెను. తరువాత వాళ్లకు రెక్కలువచ్చి ఉద్యోగపదవికి రెగిరినప్పుడు తన్ను నెత్తినపెట్టుకొని, గౌరవించి సుఖింపజేయుదురన్న యమితధైర్యముతో యామె స్వసుఖవిహీనురాలై, మగవాని మంచియాలోచనలు కూడ తనయమాయికత్వముతో మాపుచేసి, పోరి పోరి పుత్రులను ఆధరువుగల్గించు దారికిఁ దెచ్చునుకాని, పుత్రులు శత్రులన్నమాట రిత్తయగునా? కాదు!! ముమ్మాటికి కాదు!!!

“మనసూర్యం పెళ్ళివిషయంలో నింతయాలోచన విచారము లెందుకండీ. మన పెద్దబ్బాయి రామానికి లెక్చరరుపని రైనదికదా? రెండువందల జీతము. రెండోవాడు గోవిందానికి సబురిజిష్ట్రారు పదవికొరికింది. ఇద్దరూ యీనెలలోనే ప్రవేశించారు. మూడోవాడు నారాయణునకు పోస్టుమాస్టరుకు ధరకాస్తు చేసినారు. అదిగాకపోతే రైల్వేలో ప్రవేశించే సిఫారుస్పదొరికిందికదా? ఇక మనకేమిలోటు. మనకష్టాలు

గట్టెక్కినవి. చిన్న చెల్లెలిని కంటినిపెట్టుకొనియుగ్గురూ కలసి మంచిసంబంధము తెచ్చి పెళ్లిచేసేస్తారన్నలు; ఇక విచారించక ఆలోచనలతో తలవేడి పెంచుకోనక, అబ్బాయిలనుకబురంపి వాళ్లతో మాట్లాడండి." అంది సుభద్ర.

"అయ్యో! ఎంతయమాయిక సాధ్వి యీమె "అడ్డాలనాడే బిడ్డలుకాని గడ్డాలొచ్చాకబిడ్డలా!" యన్న రహస్య మెరుగదీమె? యద్భావంతద్భవతి యనునట్లు నిష్కల్మష స్వభావశీలయగుటచే తన గుణమువంటిదే యందరిదీ యనితలచునే కాని, స్వభావ భేదము యించుకైన నెరుగదుగదా! వద్దనుమా! అంతి చేయికడుగుకొనుట తుడకు ముప్పని యెంతశోధించి నను పెదచదివిపెట్టి గొప్పవిద్యలు బిడ్డల కబ్బవలె నని వంటినగలు నమ్ము చేసికొనెను. ఒక్కపట్టుచీర, కొనుక్కొమ్మంటే ఆసొమ్ముతో పిల్లలకు దర్జాగా మాట్లుబూట్లుకుట్టించి వాళ్లకాలంలో నిత్యం పట్టు చీరలే కట్టుకుంటానని మనస్సమాధానంచేసికొని సకలము వాళ్లకు ధారవోసిందికదా? ఇప్పుడు చూడాలి— వాళ్ల ప్రేమప్రవర్తనలు. నేనెక్కడ, కోపము పడెదనోయని మెల్లన తల్లిచెంత కరిగి తీయని దీనాలాపనుల నామెను మెప్పించి సొమ్ములాగి పుత్రుల మాతృభక్తిని యొకనాడు మధ్యాహ్నము కాఫీలసమయంలో పుత్రులతో సూర్యం వివాహ విషయక ప్రసంగమెత్తెను జగన్నాధంగారు."

"ఈవాళే యుద్యోగమైనదో లేదో మీకళ్లు కుట్టుచున్నాయి కాబోలు. వాళ్లు వేలుఖర్చుచేసి, సూర్యంకు పెళ్లిచేసి జీతంలో యాయప్పతీరుస్తూ, పకీరునై పెళ్లానికి నగలు చీరలు కొనకుండా వేద ముశెదులాగ యుంచమన్నావా?" అన్నాడు పెద్ద బ్బాయి రామం."

ఈమాట సమ్మెటపోటులా తగిలింది సుభద్ర హృదయానికి. ఒడలెల్ల చెమ్మగిల్లెను. "అయిందా" అన్నట్లుగా తలయూపి భార్యకేసిచూచాడు జగన్నాధంగారు.

ఇక రెండవవాడు యెట్లు భాషించునోయని కని పెట్టుకున్నారు. కాఫీకప్పు క్రిందనుంచి మొదలు పెట్టాడు గోవిందం:— రెండువందలు తెచ్చుకున్న అన్నయ్యే యియ్యలేకపోతే నూటిలోయున్న నేనేమి సహాయం చేయగలను? సబురిజిస్ట్రారు పోదాకు సరిపడు బట్టలుకుట్టించుకోవాలి. మీకోడలుకు రవ్వల దుద్దులు ముక్కుపుడకలు కావాలంటూంది. అవి చేయించాలి. చెల్లెలు పెళ్లికి నేనేమి సహాయంచేయలే నన్నాడు.

దీనితో తలిదండ్రులతలలు తిరుగుచుండెను. జగన్నాధంగారికండ్లు యెఱ్ఱబడెను. కోపముతలకెక్కెను కాని మాటరాదాయెను. ఇక సుభద్రసంగతి చెప్ప నక్కరలేదు. నిలువెల్ల నీరై కుప్పకూలిందామె. ఘస్తు పెకండ్లు పలుగుమాట లనినప్పటికీ మూడోవాడు ముద్దుగా మాటాడునాయనియు యూపై నింకా వాని కుద్యోగమేకాలేదని వారాతని పలుకరించనేలేదు.

తల్లి, తనయులపై నాశలుంచిన తల్లి, సమస్తమును తమకై ధారవోసి యుపాధిగల్పించినతల్లి మానసమిట్లే పుల్లవిరిచినట్లు విరిచేశారు తనయులు. ఆమెభావములు తారుమారైయాయి. అందుకనే మగనిరాజ్యం తన రాజ్యం యనుభవించి సుఖించాలనియు, పుత్రుల రాజ్యము చూచి సంతసించాలని యన్నారు అనుభవ శాలులైన పెద్దలు. పోనీ పెట్టినా మానినా మాకైనా మంచిగారాలేదు కదా యని విచారించిందామె. "మనసువిరిగాకనేని మరియతకదు తరమౌన" అన్నట్లు యదిమొదలా సుభద్ర, బిడ్డలక్షేమియు యడుగక చేతనై నట్లు వండిపెట్టుచు ముక్తసరిగాభాషించుచు భర్తకు పరిచర్యచేయుచు కాలక్షేపం చేయుచుండెను.

పిల్లపెండ్లి తప్పనిదౌట పొలయిల్లు విక్రయించి యేదో సంసారపక్షమువానికిచ్చి పెండ్లిచేసెనిరి. కాని తరువాత రజస్వలా శుభకార్యము లెట్లో తప్పని సరియౌట ముగురన్నలుకలిసి తాటాతూటీగా, స్వల్పమూల్యముతోచేసేసి సూర్యాన్నియత్తవారింటికి

పంపేసి తమబలువు వదల్చుకొనిరి. ముగ్గురుకోడళ్లు కాపురానికొచ్చిరి. అత్తగారే వంటలక్కవలె రెండు పొర్లు వండుచుండెనే కాని, యొక్కకొడుకూ తమ తమ భార్యలను ప్రోత్సహించికాని, కోపపడికాని యొకసారైనా వండించరైరి. పైపనులకైనా సహాయపడనీయక రాణివాసపుస్త్రీలలా కాఫీలు కాపించుకొని త్రాగుచు మెలగుచుండిరి. పెద్దావిడ యింగ్లీషు విద్యావతి. సాయంకాలము భార్యాభర్తల షికార్లు, మీటింగులు, రాత్రిళ్లు సినీమాలు, వారిప్రవర్తన వేళకు భోజనాలు గాయున్నది. రెండోయామె ధనవంతుల యాడుబిడ్డ. పనిచేయుట నీచలక్షణమన్న యభిమాన గర్వవతి స్వతంత్రురాలు. ఇంట్లో సగటుమీద వండిన వంట నచ్చక నిత్యము స్వంతసొమ్ముతో హోటలు కూరలు వేపుళ్లు వేరుగాచేసుకొని యందరి పంక్తిలో నున్నను భర్తకేసి తానువేసుకొని తింటుంది. ఇట్టి నీల్గుబోతు, యత్తగారికి పరిచర్యచేయునా? భార్యకు సలాందారుడు భర్త ధనముండుటచేత. ఇక మూడవ యామెసంగతి: సుగుణవతి అత్తగార్కి తోడికోడళ్లు చూడకుండా చాటుమాటున సహాయపడుచుండును. తన యక్కలుచూస్తే సమానమువకే కొంచబరిచి హేళనచేస్తారన్న భయ మొకప్రక్కయు, అంతమంచి యత్తగారి కింతటియగచాట్లా! ఎట్లన్న విచార మొకప్రక్కను యామెను వేధించుచుండెను. అందుచే చాటుగా నామె కుపచరించుచుండెను.

"చేసికొన్న కర్మమోయి, శంభులింగమా! అనుభవించక తప్పునా అబ్బులింగమా" యన్నట్లు కొడుకుల నింతగా వృద్ధికిదెచ్చి చేతకాసు లేకుండచేసికొనిన తన తెలివితక్కువకు మనసులో దుఃఖించుచు మరొక దారి లేక, వారి చీదరింపులకు తలయొగ్గుచు నట్లనే వృద్ధులు కాలక్షేపం చేయుచుండిరి.

తల్లి చిరుగులబట్టలు కట్టుకున్న కొడుకుల కళ్లు మూసికొనిపోయాయి. కోడళ్లకక్కరలేదు. తమకి పెళ్లాలకు పట్టుచీరలు కొనుక్కొనుటే కాని అత్తగార్కి రెండుకట్టుడు చీరలు తెచ్చిపెట్టండని చెప్పే కోడలొక్కతీ లేదు. ఏపేరంటమొచ్చినా అత్తగారిని వాళ్లు రమ్మనుటేలేదు. ఎందుచేత? తమహోదాకామె సరిరాదు. వంటిని నగలేదు, కట్టుటకు మంచి చీరైన లేదు. అట్టిపేదరాలు యత్తగారు తమతో నెట్లురా నర్హురాలని వారి యూహ. సత్స్వభావ యగు సుభద్ర, కొడుకుల ప్రవర్తనలతో కుమిలిపోవుచుండెను. మనబంగారము మంచిదైనరొడల, కంసాలి ననవలసిన పనియేమని, తనవాళ్లే కానివాళ్లవగా, పెరవాళ్లను కోడళ్లు తమవాళ్లెట్లగుదురని యెంచి, తప్పుకు తావీయకుండ, మాటపడకుండ, తలవంచికొని, యెవరికేమియు ననకుండ కాలము వెళ్లబుచ్చుకొనుచుండెను. కాని యొక్కసంగతి కామె ఖేదపడుచుండెను.

తమకెట్లున్నను, నాల్గుయేండ్లయి, నట్టింటికొక్క పండుగకైన కూతుళ్లు రాలేదు. తమకా స్వతంత్ర ధనములేదు. కుమారులకి వారి తలంపేలేదు. ఇక వారిని తీసుకువచ్చి, నట్టింట నాల్గురోజులుంచుకొని, యొక క్రొత్తబట్ట పెట్టి సాగనంపుటెట్లన్న యూహయే యామెను వేధించుచుండెను. ఎంతదైశ్వర్యములో సౌఖ్యపడుచుండినా స్త్రీలకు పుట్టింటి యభిమానము మెండుకదా! చూచాయల, అన్నల సంగతి తెలిసినవారగుటచే, తమ సత్య సూర్యములు, పుట్టింటికేగు తలంపులే విడచిరికాని, తలిదండ్రుల చూడవలెనని దిగులుపడిపోవుచుండిరి. పిలువకపోతే వెళ్లుటెట్లని, మగలహేళనలకు జడిసి, వారంతట వారు రామనిరి. తలిదండ్రులను పిలిపించుకొనుటకా యస్వతంత్రలు.

ఇట్లుగా వారును, యట్లుగా, తలిదండ్రులును హృదయవ్యథ నొందుచుండిరి. ఇట్లుండ సంక్రాంతి పండుగవచ్చింది. పెద్దకోడలు, చిన్నకోడళ్లు మగలను దీసికొని పుట్టింటికేగిరి. మూడవయామె సంతతు క్రితమే వచ్చినదగుటచే యా పండుగకు వెళ్లలేదు.

కొంచెము తనకు సహాయకారి యాకోడలే యగుటచే, సుభద్రమ్మ తనయభిలాష యామె కెరింగించెను. ఆకోడలు సుగుణమణియగుట, స్త్రీల యాశ లందరికిని యొకటేయన్న తలంపుతో తనమగనికి, యత్తమామల యభిప్రాయ మెరింగించి, నచ్చచెప్పి, ఆసబడుములను, దీసికొనిరా మగనిని బంపెను. ముందుగా పెద్దామెయింటికేగి నిలచెను. అన్నవచ్చె నన్న సంతసమున, తమరిని చూచుటయే లేదన్న ద్వేష భావము దూరీకృతమవగా, చెల్లెళ్లు ముగ్గురుకూడ, పరమానందభరితముగా, వానిని గౌరవ పురస్సరముగా నాదరించి, క్రొత్తబట్టలు కట్టబెట్టిరి. చెప్పుటకన్న చేసిచూపించుటచే, నితరుల మనస్సుల కెక్కుడుగా నాటును. వీరి యవ్యాజానురాగమున్ను తమ యనాదరణయు, తావేలుచేసికొని, అన్నగారెంతయు తమ యవినీతికి నగచెను. నాల్గేండ్లయు, తమనుంచి యొక్కరవికల బట్టైన చెల్లెలెరుగరుగదా! అట్టిఅన్నకు విందులు. నూతనాంబర బహుమానములు, ఇట్టి పరిస్థితి, గూలములా వేధించుచుండెను. బావలను బ్రతిమాలి చెల్లెళ్లనుఁ దోడ్కొని నారాయణు డింటికి వచ్చెను. కూతుండ్రు, తలిదండ్రుల నాలింగనమొనర్చుకొని, కండ్లనీళ్లు నించిరి. తల్లివిచార మపారము. సంగతులన్నియు సావకాశముగా తల్లివారల కెరింగించెను. మూడవకోడలి సహాయాదరణముల చేతను, నారాయణుని ఖర్చుచేతను, పండుగ లానందకరముగా గడచెను. ఈసారి చెల్లెళ్లతో పాటు తల్లికి తనయుడు నూతన వస్త్రముల నొసగెను. తండ్రికి కూడ నిచ్చెను. అగర్భ శ్రీమంతులై, సుఖసంపద లనుభవించిన తలిదండ్రులు, రాతిహృదయముగల తమ యన్నల మూలమున, కుచేలముల ధరించుట, భరింపరాని దుఃఖహేతువై, మిగతా యన్నలురాగనే, వారుముగ్గురుకలిసి సంతుల ప్రకారము తలిదండ్రుల తమవద్దనుంచుకొనుట కేర్పరుచుకొనిరి లేపసత్య నూర్యములు.

పండుగల యనంతరము కోడండ్రిరువురతో, కొడుకులువచ్చి చెల్లెళ్లరాకఁజూచి, తమరు లేకుండా చూచి పీరలను తీసుకువచ్చు కుట్లాలోచన లేలయని, చిరుబురులాడిరి. కోడళ్లు యాడబిడ్డలను పల్కరించనేలేదు. తమకి భుక్తికేలేనప్పుడు వదినలభయము కాని, ధనశాలులకు వీరిలెక్కయేమి. ఒకనాడు భోజనసమయమున ప్రస్తావన వశమున తల్లియు, కూతుళ్లును, కలిసి అన్నలను చదచివాట్లువేసిరి. "మీ నిమిత్తమే కదా యీసాధ్వి బొందుధరించెను. మీమీ యున్నతికైయే యీమె స్వసౌఖ్య నాశన మొనరించుకొని. చేత కానులేని నిర్ధనురాలయ్యెను. కృతఘ్నులార! కఠిన శిలకైన, మాతృపితృభక్తి యుండునే అంతకన్న నిర్దయులు మీరు. కన్నవారి ఋణముదీర్చనివాడు, కులనాశకుడు రౌరవాది నరకములు బడునని పురాణములు ఘోషించుచున్నవి. మీకు భారముకాని, యీవృద్ధులు మాకు భారము కాదు. భార్యలనలంకరించి, తల్లిని దాసిగా తయారుచేయు మీవద్ద వారి నిక యుంచజాలము. మాతో గొంపోయెదమని యొక్కొక్కరింట నాల్గేసిమాసములుంచికొన నేర్పరుచుకొని కూతుండ్రు సుభద్రా జగన్నాథముల తమ పిండ్లకుఁ గొంపోయిరి. సకల సౌఖ్యములవారిని బూజించుచు, మాతృ, పితృఋణములఁ దీర్చికొనుచుండిరి.

తలిదండ్రుల నేడ్పించిన యనుభూతి కేఁ బోవునా!! ధన మశాశ్వతము. స్థిరపడపడికలు లేనివారలను లక్ష్మి విడనాడ యీడిప్రెసన్ కోజులలో మొదటి యిద్దరి యుద్యోగములూడెను. రెండవవాని భార్య పుట్టినింటి ధనము జూచికొని, మగనిని పురికొల్పి పుట్టింటికేగెను. కాని యిల్లరికపుటల్లునిపాట్లాతనికి దప్పలేదు. వచ్చేదామంటే వేరాధరువులేక, భార్యాహస్తమందలి బొమ్మయై నౌకరియై మెలగుచుండెను. పెద్దామె, నీకేలేనప్పుడు నాకేలా పెట్టగలవని, ట్రైనింగై స్వతంత్రపాధిఁ గల్పించుకొనుటకై స్కూలులో ప్రవేశించెను. మూడవవాని కాపురము బాగుండెనుకాని, అన్నలకు పెట్టుటకు వారితమ్ముడు కాడు గనుకనా? లేమిదేవత విశేషముచే మూపు క్రిందికిదిగింది కాని, మరివారురారు, కూతుళ్లు పంపరు. ఇదే పుత్రపుత్రికా హృదయభేదము, పురుషుఁడు శిల. స్త్రీ ద్రవము.!!!